# హనీమూన్ ★

రచన :
శ్రీ రామచంద్రా రెడ్డి.

(గత సంచిక తరువాయి)

రామూలక్ష్మి ఒకే బడిలో చదువుకొంటున్నారు. ఒకరికొకరు ఎంతో ఆప్యాయంగా వున్నారు. వారిద్దరిని ఒకింటివారిగా చేయుమని కడసారిగా ప్రార్థించాడు. రంగనాథం అలాగేనని చేయికలిపాడు.

కడసారిగా రాముని దగ్గరకుపిలిచి తనవితీర ఒక్కసారి అతన్ని నిమిరాడు. లక్ష్మినిపిలిచి, లక్ష్మి! యిలాగే బావను యెల్లకాలము చూచుకోవమ్మా! అని అతనితో చెప్పాడు. ఆదెమ్మను పిలిచి అమ్మా ఈ బిడ్డ నీ బిడ్డ ఎలా చూసుకొంటావో తల్లి అని రాము చేయి ఆమె చేతిలోపెట్టి కన్నుమూశాడు. అందరు బోరున ఏడ్చారు.

రాము మనశ్శాంతిలేక మిగిలిన పరీక్షలు సరిగా చదువలేకపోయాడు. అసలు పరీక్షలకే కూర్చోలేనన్నాడు, లక్ష్మి ఓదార్చింది, నీవు పరీక్షలకు తప్పక కూర్చోవాలి, పాస్ అవుతావు అని చెప్పింది. రాము ఏలాగో పరీక్షలు వ్రాశాడు.

పరీక్ష ఫలితాలు నోటీసుబోర్డులో వేశారు, లక్ష్మి పాసైంది, రాము తప్పిపోయాడు, లక్ష్మి మనస్సు ముక్కలుముక్కలైపోయింది. బావ ఫైలయి తాను పాసయ్యాను బావను యింటిలో అమ్మ ఎపుడూ తిట్టుతుంటుంది. ఫీజు కట్టుటకు డబ్బులివ్వదు, నానావిధములు పీడిస్తుంది, లోకులుకూడ బావ పరిస్థితులెలావున్న నిందిస్తారు, కాబట్టి బావ నిందలు పాలుకాకూడదు, అమ్మవద్ద చీవాట్లు తినకూడదు. ఎలాగైన రాముని కృతార్థుని చేయించాలని మనస్సు ఆరాటపడింది, గబుర్పాటుతో ఆవేదన భారముతో హెడ్మాస్టరు రూంకై పరుగుతీసింది.

హెడ్మాస్టరు లోకనాథంగారు ఫైల్సు తిరగేసుకుంటున్నాడు. లక్ష్మి నమస్కారముతో హెడ్మాస్టరు ఫైల్సులోనుండి తలపైకెత్తి లక్ష్మి రాకను ప్రశ్నించాడు. ఆమె తన బావకు జరిగిన కథనంతా వినయభావముతో, గాద్గదికముగా వెలబోసింది.

లక్ష్మి అంటే స్కూల్ స్టాఫుకంతా మంచి అభిప్రాయముంది ఆమెమీద. ఎపుడు ఎవరితోను పోట్లాడేది కాదు, అల్లరిగా కనుపించేది కాదు. మంచితనము మూర్తీభవించినట్లు ముద్దుగావుంది ముగ్గులను గావించేది. ఆమె మనసులో మంచిమాటలు మూటలుగట్టుకొన్నాయి తరగతిలోను ఉపాధ్యాయుల ఆదరాభిమానములను మెండుగా జూరగొన్నది. ముఖ్యముగా లెక్కలులో మంచి జీనియస్ మైండ్, కనుక ఆమె అంటె లెక్కలు మాష్టారు రాధాకృష్ణమూర్తికి అభిమానమెక్కువ. ఇక తెలుగు పద్యములు పాడుటలో సరేసరి.

హెడ్మాస్టరుగారు రిజిష్టరు తిరగవేసి లెక్కల్లో తప్పినాడని ఒకసారి లెక్కలు మాష్టారుని చూచితే ప్రయత్నిస్తాము అన్నారు.

రాధాకృష్ణమూర్తిగారు లక్ష్మి ఆవేదన అర్థముచేసికొని హెడ్మాస్టరుతో కన్సల్టు చేశాడు.

సెకండ్ లిస్టులో రాము పాస్ అయినట్టు ప్రకటించబడింది.

లక్ష్మికి యిపుడు ఎంతో ఆనందముగా ఏదో తృప్తి గుండెనిండా నిండుకొంది. హిమాలయా పర్వతాలెక్కినంత గర్వముతో ఉప్పొంగిపోయింది.

లక్ష్మి వాకిట అడుగుపెట్టగనే ఆదెమ్మ ముద్దాడింది. రాము తప్పిపోయాడట—నువ్వు పాస్ అయ్యావట సుజాత యిపుడే చెప్పిపోయింది. వాని మొహానికి అంత అదృష్టమా? పొడిచింది.

అసలు విషయం తెలిసిన ఆదెమ్మకు ఒళ్లు మండిపోయింది, చీమలు, జెర్రెలు ఒంటిలో పారాడినట్లైంది. వేయితేళ్ళు కూతపెట్టినట్లైంది.

లక్ష్మి త్యాగానికి రామనాథం మెచ్చుకొన్నాడు. అతని హృదిలో సప్తసముద్రాలు సంతోషముతో ఘోషించాయి.

ఇలా రోజులు గడిచాయి..........

ఎస్.ఎస్.ఎల్.సి. పబ్లిక్ పరీక్షల్లో యిద్దరు కృతార్థులయ్యారు.

పై చదువులకు పోవాలని పట్టుపట్టుంది లక్ష్మి,

మీరు కొనే సరకు...

మంచిదైతే అసంతృప్తికే తావులేదు.

మీ శరీరానికి మరింత అందము నిచ్చేది

## - టెలివిజన్ బనియన్లు -

అన్ని ఊళ్ళలో ఏజెంట్లు కావలెను.

: తయారించువారు :

Fair deal ఫెయిర్ డీల్ నిట్టర్స్

తిరుపూరు-638602

విజయవాడ డిస్ట్రిబ్యూటర్స్: వి. కె. ఎం. బనియన్ స్టోర్,

నెం. 60, వస్త్రలత, విజయవాడ_1.




ఇంకా ఎందుకే చదువు పెళ్ళిచేసుకొని హాయిగా కాలము గడపమండ చదువట చదువు అంది ఆదెమ్మ.

రామనాథంకూడ ఆలాగే అన్నాడు, అమ్మా మనకు వచ్చే ఆదాయం ఖర్చులకే సరిపోతుంది. ఈ కరువు కాలంలో అప్పులు తెచ్చి చదివించాలంటే చాల కష్టము అన్నాడు.

"పోనీ, బావను మాత్రము చదివించచదాం" అంది లక్ష్మి, "ఎలాగో నీయిష్టం తల్లి" అన్నాడు రామనాథం కష్టంగా, "వద్దు మామయ్యా, కాలేజికి వెళ్ళటానికి నాకు యిష్టములేదు. ఇంటిదగ్గర నేవుంది ప్రైవేటుగా చదువుకుంటాను" అన్నాడు రాము.

రాము లక్ష్మికూడ యింటివద్దనే చదువు ప్రారంభించారు.

★ ★ ★

ఆ సంవత్సరము వెరుశనగ, బెల్లము బాగుగా గిరాకి వుండుటచే డబ్బులు మెండుగా వచ్చాయ్, భార్యతో చెప్పి ఏమేవ్! యీ ఏడు రాముకు లక్ష్మికి మూడుముళ్ళు వేయించేద్దాం, దేవుడు మనపై జాలిజూపాడు. వచ్చే కాలముకన్న పోయేకాలము మంచిదన్నారు పెద్దలు. వాళ్లు పరీక్షలునుండి తిరిగివస్తానే ముహూర్తం నిర్ణయించాలి అన్నాడు రామనాధు.

అదేంకుదరదు నేను ప్రెశిడెంటు అబ్బాయికి యివ్వాలని నిశ్చయించుకొన్నాను. ముహూర్తముకూడ నిర్ణయము చేశాము, వచ్చే పూర్ణిమ వెళ్లిన ఐదవ రోజే శాంతిక వేలు, ఒక ఫ్లైమూత్ కారు కట్నము. అబ్బాయి ఇంజనీరు చదువుకొన్నాడు, పేరు శంకర్, చాల మంచివాడు, ఆ...ఇదే నా నిశ్చయం అని గట్టిగా చెప్పింది.

భూమి ఆకాశం యేకమైనట్లు తోచింది, మండే గుండాల్లో చిక్కుకొన్నట్లు విలపించాడు, గుండెల్లో అగ్నిపర్వతాలు నిప్పులు చెలరేగాయ్, రామనాథం క్రుంగిపోయాడు. భార్య యిలా అంటుందని కలలో కూడ అనుకోలేదు, గుండె కరిగి నీరైంది.

ఏమేవ్! ఏమొచ్చిందే నీకు చేటుకాలము? చిలకా గోరింకల్లా ఒక గూటిలోని జంట పక్షుల్లా మెలిగేవారిని విడదీయాలంటే నీకేమి పాడుబుద్ధి బుట్టింది, పాపిష్టి డబ్బు నిన్నింత పని చేయిస్తుంది, నా మాట విను అని ...మనకా సంబంధము వద్దు... రాము_లక్ష్మికే పెళ్ళి చేద్దాం, చిన్ననాటినుండి యిువి మనమన్న అనుబంధాలు మరల వాని గతి ఏమికాను, నీమనస్సు మార్చుకో! అసలు అమ్మాయి యెలా ఒప్పుకుంటుంది పెళ్ళికి...

ఆ విషయము నీకనవసరం, నేను ఒప్పించుకుంటాను. ఇష్టమైతే వాడు నువ్వు చూస్తువుండండి లేకుంటే ఎక్కడికైన వెళ్ళిపొండి...అంతే...

రామనాథం ఏమియు మాట్లాడలేకపోయాడు, మాట్లాడలేదుకూడ,

రాము, లక్ష్మి బి.ఏ. పరీక్షలు వ్రాసి తిరిగివచ్చారు. ఒకరోజు తమాషగా ఎవర్ని పెళ్ళిచేసుకుంటావే లక్ష్మి అంది ఆదెమ్మ, లక్ష్మికి దుఃఖము పొంగిపోర్లింది. ఏమి చెప్పాలో అర్థముకాలేదు. అమ్మతో ఈ మాట్లు ఎందుకు వచ్చిందో తెలియదు. ఇష్టమువచ్చినవారినంటు లేచి వెళ్ళింది.

అత్తయ్య ఎన్నడు అనలేని మాట ఇప్పుడెందుకనినదో రాముకికూడ అర్థంకాలేదు. రామనాధం మౌనం వహించాడు.

రాములో అనుమానము బయలుదేరింది, మామయ్యను అతని తెలిసికుందా మనుకున్నాడు, కాని అడిగే ధైర్యము లేకపోయింది, తనలోనే అణచుకొని బాధపడ్డాడు.

పౌర్ణమిదాటి రెండు రోజులైంది, ముహూర్తము మూడు రోజులుమాత్రమే వుంది.

ఆరోజు ఆదెమ్మ రాముని ఆప్యాయముగ పిలిచి చనువుగా మాట్లాడింది. అత్తయ్యలో యేదో మార్పు వచ్చిందనుకున్నాడు రాము, రామనాధంకు అర్థమైంది ఎందుకిలా చేస్తున్నదో...

రెండు వందల రూపాయలిచ్చి మిత్రులతో మదరాసుకు పోయి రమ్మంది, లక్ష్మి నేనుకూడ వెళ్తానన్నది. వద్దు లక్ష్మి వాళ్ళంతా మగవాళ్ళే పోతున్నారు. మరోసారి మీరిద్దరు జంటగానే వెళ్ళొచ్చుతే అన్నది ఆదెమ్మ. లక్ష్మి, బావ ఆనందము తీసుకోరి అలాగే కాని నువ్వుపోయిరా బావ అంది,

రాము లక్ష్మిమాట కాదనలేక బాధతో మదరాసుకు బయలుదేరాడు మిత్రులతో.

ఆదెమ్మ "పెండ్లి పిలుపు" పత్రిక యిచ్చింది లక్ష్మికి. అందులో తన పేరు ప్రెసిడెంటు అబ్బాయి శంకర్ పేరువున్నది. లక్ష్మిలో కోపాన్ని జ్వాలలు ప్రజ్వరిల్లి వాయి, ఆడవినాగుపాములా బుసకొట్టింది ఆవేదనతో దహించిపోయింది, నీవు కన్న తల్లివా? రాక్షసివా? కూతురు గొంతునే తడిగుడ్డతో కోస్తావా? అని నానామాటలు దూషించింది.

లక్ష్మీ! ఎందుకలా యెగిరిపడతావ్? అతను రాముకంటే ఏమి తీసిపోయాడు, అతనంటే ఎందుకిష్టము లేదు? ఇంతవరకు అక్కడున్న లక్ష్మి నవ్వుకాదు, ప్రక్క—పల్లెటూరి అమ్మాయి, లక్ష్మి...అని పేరున్నందుకు నీకు చూపించాను ఏమంటావోయని, నవ్వింది ఆదెమ్మ.

లక్ష్మి నమ్మలేదు, నాన్నా! నీవైన నిజము చెప్పు అని బ్రతిమాలింది, ఔను లక్ష్మి, ఆ అమ్మాయి ప్రక్కవూరే, నీవేలా అవుతావు చెప్పు తల్లి అన్నాడు రామనాధం.

★ ★ ★

పెళ్ళిరోజు వచ్చింది, ప్రెసిడెంటుగారి గృహము పచ్చని తోరణాలతో రంగురంగుల దీపాలతో భూలోక స్వర్గంలా అలంకరించారు బాజాభజంత్రీలు మ్రోగుచున్నవి. రామనాధం, ఆదెమ్మ పెళ్ళికి బయలుదేరారు, లక్ష్మిని బాగుగా ముస్తాబై సిద్ధముకామన్నారు, నాకేమి భయముగావుంది, గుండె బరువుగావుంది, కుడి కన్ను అదురుతున్నది నేను రాను మీరే వెళ్ళండి అంది లక్ష్మి



బాబ్ అండ్ బాబ్ వారి
"ఓ మనిషి తిరిగిచూడు"లో
జయసుధ,



ఎల్లప్పుడూ...

ఒలింపిక్

బ్లూబర్డ్ బనియన్లనే

ఉపయోగించండి.

: తయారించువారు :

ఒలింపిక్ నిట్టింగ్ కంపెని, తిరుపూరు-638604.

అలా అంటే ఎలా తల్లి, నీవొక్కతే లంకంత యింటిలో ఎలా వుండగలవు, నీకేమి భయములేదు, నేనున్నానుగా బయలుదేరమన్నాడు రామనాథం.

రామనాథం, ఆదెమ్మ, లక్ష్మి పెళ్ళి గృహము చేరుకొన్నారు, ప్రెశిడెంటు సుందరం గౌరవ మర్యాదలతో స్వాగతము పలికాడు.

పెండ్లికూతురు నలంకరించుటకు లక్ష్మిని పిలిచారు. నేను రాను నాకు భయముగావుంది అన్నది, నీకేమి భయమువొద్దు, పదవే నేను వస్తాను అని తీసికెళ్ళింది ఆదెమ్మ.

పెండ్లికూతురును చూడగనే లక్ష్మికి అనుమానం కల్గింది, ఆ లక్షణాలు ఒక్కటికూడ లేవు, నీపేరేమిటి ...అడిగింది లక్ష్మి, తత్తరపాటుతో ల...ల...లక్ష్మి అంది, ఎందుకలా భయంగా మాట్లాడుతావ్ అన్నదీ లక్ష్మి, ప్రక్కనున్నవారు కాస్త నెత్తిగనే నువు బాగా అలంకరించు ఉ...ఊ...అన్నారు.

నీవుకూడ చక్కా అలంకరించుకోవే! ఇంటిదిగ్గర మాడావిడిగా వచ్చేశావ్ అంది ఆదెమ్మ, లక్ష్మిని అక్కడున్నవాళ్ళంతా ఔను లక్ష్మి నీవు మంచి దుస్తులు వేసుకో...అని బాగా సర్ది పూలు ముడచారు.

ఇంతలో శాస్త్రిగారు ముహూర్తము వేళ మించిపోతుందని పెళ్ళికూతురుని తీసుకరండని కేకవేశాడు, పెళ్ళికూతురుకు తోడు లక్ష్మిని పెట్టి ప్రక్కనే ఆదెమ్మ వచ్చింది.

పెళ్ళిపందిరిలో పీటలమీద కూర్చునే సమయంలో పెళ్ళికూతురుని ప్రక్కకునెట్టి లక్ష్మిని బలవంతముగా పట్టుకొని కూర్చునిపెట్టింది, వాయిద్యాలు వాయించమని శాస్త్రిగారిని మంత్రాలు చదువమని తటాలున పెండ్లికుమారుని మంగళసూత్రము కట్టమన్నది ఆదెమ్మ, చెప్పినట్లు అంతా ఒక్కక్షణములో జరిగిపోయింది.

అమ్మా! అని కేకవేసి నేలకూలింది లక్ష్మి, రామనాథం యీ దృశ్యాన్ని చూడలేకపోయాడు, ఆదెమ్మ ఏమీ మాట్లాడలేదు. మంచినీళ్ళుదెచ్చి లక్ష్మి మొహాన చిలకరించారు, కనులు తెరచింది, ఆమె గుండెల్లో వేయి రూపాలు కోశాయి, అణుకణువులా వాడి సూదులు గ్రుచ్చాయ్.

అమ్మా! ఇదేనా నీవుచేసిన న్యాయం, చిన్ననాటి నుండి పెట్టుకొన్న ఆశలను, ఆశయాలను నాశనముచేసి నా జీవిత భవిష్యత్తును వమ్ముచేయుటకు నీ మనస్సెలా ఒప్పినది, ఛీ...నీది కడుపుకాదు, బురదకుంట. నీ గుండెలు మాతృతము కరుడుగట్టిన రాతిబండలు. ఛీ... ఛీ...నీ కడుపున పుట్టడమే హీనము అని దూషించింది.

ఆదెమ్మ పాతికవేలు రూపాయల నోట్ల కట్ట, ప్లైమౌత్ కారు చూపించింది.

ఔను! నేడు ప్రతి ఒక్కరికి కావలసినది డబ్బు, ఆ డబ్బు పిశాచే అందరిని తోలుబొమ్మల్లా ఆడించి మనిషిలో మమత, మానవత్వము నశింపజేస్తుంది... సమాజమెంత హీనముగా మారిపోయింది.

నాన్నా! కన్నతండ్రివై ధర్మమూర్తిలాంటి నువ్వు కూడ యిలా నమ్మించి గొంతుకోస్తావనుకోలేదు. భారతదేశానికి స్వాతంత్ర్యమువచ్చి ఇరువదిఐదేళ్ళు అగుచున్నప్పటికి భార్యలదగ్గర స్వాతంత్ర్యములేక. ఎంతమంది




"జీవిత నౌక"

డి.వి.ఎస్. పతాకం క్రింద నిర్మాత శ్రీ డి.వి.యస్. రాజుగారు నిర్మించిన చక్కని సెంటిమెంటల్ కథా గమనంగల చిత్రమే "జీవిత నౌక"

ప్రముఖ దర్శకుడు శ్రీ కె. విశ్వనాథ్ దర్శకత్వంలో తయారైన ఈ చిత్రంలో శోభన్ బాబు, జయప్రద, రాజబాబు, శరత్ బాబు, ముక్కామల, సాక్షి రంగారావు, కె. కె. శర్మ, గిరిజ, విజయభాను, రమోల, మాస్టర్ రాము మొన్నగు నటీనటులందరూ నటించారు. అందాల భవంతి కల్పనా ప్యాలెస్‌లోనూ, ఏ.వి.యం. మరియు వాహినీ స్టుడియోస్‌లోనూ షూటింగులు జరిగింది. జూనియర్ సముద్రాల సంభాషణలు లిఖించిన ఈ చిత్రానికి కె. వి. మహాదేవన్ సంగీత దర్శకత్వం నిర్వహించారు. జి. కె. రాము ఛాయాగ్రహణం, కళాధర్ కళానైపుణ్యం, బాలు కూర్పు—ఈ చిత్రానికి మెరుగులు దిద్దుతున్నాయి. అందాలు వెదజల్లే ప్రకృతి దృశ్యాలు నిండిన ఈ "జీవిత నౌక" అపూర్వకానుక కాగలదు. ప్రెస్ రిలేషన్స్: శ్రీకృష్ణ.

★ ★ ★

"సావాసగాళ్ళు"

నిర్మాత శ్రీ డి. రామానాయుడు విజయా అండ్ సురేష్ కంబైన్స్ బేనర్ క్రింద నిర్మించిన "సావాసగాళ్ళు" వర్ణచిత్రం విశాలాంధ్రంతటా విడుదల అయింది.

సావాసంలో ఎంత తియ్యదనం వుందో చవిచూపే చక్కని చిత్రంగా రూపొందిన ఈ "సావాసగాళ్ళు" చిత్రంలో కృష్ణ, గుమ్మడి, సత్యనారాయణ, నాగేష్, అల్లు రామలింగయ్య, గిరిబాబు, జయచిత్ర, ప్రభ, రమాప్రభ మొన్నగు నటీనటులందరూ నటించారు. మోదుకూరి జాన్సన్ రచన, జె. వి. రాఘవులు సంగీతం, ఏ. వెంకట్ ఛాయాగ్రహణం, మార్తాండ్ కూర్పు, ఆత్రేయ పాటలు, బోయిన సుబ్బారావు దర్శకత్వం నిర్వహించిన ఈ చిత్రకథకు ప్రత్యేక అలంకరణలుగా చేకూరాయి. ప్రెస్ రిలేషన్స్: శ్రీకృష్ణ.

★ ★ ★

"స్నేహం"

సృష్టిలో తీయనిది స్నేహమేనోయి! అన్నారు ఓ భావకవి. మిత్రత్వానికి మించిన పెన్నిధి యేమున్నది? ఇలా స్నేహానికి ఎందరో ఎన్నెన్నో అర్థాలు చెప్పారు. అందుకే కొందరు బంధుత్వానికే ఎక్కువగా విలువనిస్తారు. ఎక్కడ పుట్టి ఎక్కడ పెరిగారో శీను, కృష్ణలిద్దరూ మిత్రులైనారు. వారి మిత్రత్వం విడిపోని బంధంగా పెరిగింది. శీను గ్రుడ్డివాడైనా మౌత్ ఆర్గన్ మధుర మనోహరంగా వాయించేవాడు. కృష్ణ కుంటివాడైనా ఎంతో కమ్మగా పాడేవాడు. వారి గానామృతం విన్నవారు ఆనందంగా వారికి తోచిన పారితోషికం యిచ్చేవారు. దొరికినదానితో తృప్తిపడి కాలం గడుపుతున్న వారిమధ్యకు ఓ చిన్నారి పాప వచ్చింది. వారి గానం విని పరవశించిపోతూ తనకు తోచిన సహాయం చేసేది ఆ ధనవంతుల బిడ్డ. వారి ముగ్గురి మైత్రీమధ్య ఎంతో చక్కగా సాగిన కథాసృష్టియే "స్నేహం" చిత్రం. ముత్యాలముగ్గు దర్శకుడు శ్రీ బాపు దర్శకత్వంలో రాజమండ్రి, బొమ్మూరు, ధవళేశ్వరం మొన్నగు రమణీయ ప్రకృతి సౌందర్యం వెల్లివిరిసే ప్రాంతాలలో, వాస్తవిక గృహాలపై షూటింగు జరిగి నిర్మాణంపూర్తి అయింది. శ్రీ ఇషాన్ ఆర్య ఛాయాగ్రహణం, శ్రీ కె. వి. మహాదేవన్ సంగీతం, శ్రీ ఎం. వి. ఎల్. రచన ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణలుగా చేకూరాయి. శ్రీ సి. నారాయణరెడ్డి, శ్రీ ఆరుద్రల కలంనుంచి ఉరికిన పసందైన ఎనిమిది పాటలు శ్రోతల వీనులకు విందుకాగలవు. కళ: భాస్కరరాజు, కూర్పు:

---

భర్తలు కానిసలుగా ఈ సమాజంలో వున్నారంటే సిగ్గుచేటు...బోరున ఏడ్చింది లక్ష్మి.

ఇంతలో శంకర్ కారు హార్న్ మ్రోగించాడు. అమ్మా! హనిమూన్ కారు సిద్ధముగావుంది, అయ్యగారు రమ్మంటున్నారు అన్నాడు నౌకరు.

వధూవరులిద్దరు బయలుదేరారు. శంకర్ డ్రైవర్ చేస్తున్నాడు, వేగము హెచ్చింది, బ్రేక్ ఫైలయ్యింది. కారు మానుకు 'ఢీ' కొనింది, శంకర్ తల బ్రద్దు అయ్యింది లక్ష్మి ప్రపంచాతప్పింది, హనిమూన్ అఖరయింది,